# డాక్టర్ చుక్కా రామయ్య

## లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డు

ఆయన భూస్వామ్యవ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తారు...ఎంతకాలమీ అన్యాయాలను గట్టిగా ప్రశ్నించారు..

దాంతో ఊరిపెద్దల ఆగ్రహానికి గురయ్యారు..

దళితులు, అణగారిన వర్గాలను ఆదుకోవడానికి ముందుకొచ్చారు...

బ్రాహ్మణకులంలో పుట్టి....దళితులతో తిరుగుతావా అని కుల పెద్దలు మండిపడ్డారు..

నాటి నైజాము ప్రభుత్వ అన్యాయాలను ప్రశ్నించారు..రజాకార్ల దౌర్జన్యాలపైన తిరగబడ్డారు.....

సహించలేని కర్కశ నిజాం ప్రభువులు...అరెస్టు చేశారు. దాంతో ఏళ్ల తరబడి జైలు జీవితం గడపాల్సి వచ్చింది..

చావు బతుకుల మధ్యన రేపు ఏంటో తెలియని విపత్కర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడారు..

ఆయనే డాక్టర్ చుక్కారామయ్య... రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని విద్యావేత్త..

ఎంతో మంది పేద గ్రామీణ విద్యార్థులకు ఐఐటీల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించిన విద్యాదాత

క్లిష్టమైన గణిత సమస్యల పరిష్కారాలను ఎంతో సులువుగా విప్పిచెప్పే విశిష్ట ప్రతిభాశీలి..

(చిన్న స్పాట్)

ఉద్యోగవిరమణ తర్వాతకూడా విద్యావ్యాప్తికోసం కృషి చేయాలనే సంకల్పంతో 1985లో హైదరాబాద్ నల్లకుంటలో ఐఐటీ స్టడీ సర్కిల్

ప్రారంభించారు. అనతి కాలంలో ఆయన ఐఐటీ కోచింగ్ సెంటర్ అద్భుతమైన ఫలితాలను అందిస్తూ దేశవ్యాప్తంగా పేరు సంపాదించుకుంది.

దాంతో చుక్కా రామయ్య .....ఐఐటీ రామయ్యగా గుర్తింపు పొందారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా గూడూరు గ్రామంలో నర్సమ్మ, అనంతరామయ్య దంపతులకు 1925 నవంబర్ 20న జన్మించారు రామయ్య.

నాగార్జున సాగర్ ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్గా 1983లో రిటైరయ్యారు.

పదవీ విరమణ తర్వాత హైదరాబాద్ నల్లకుంటలో నివాసమేర్పరుచుకున్నారు..

ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, జేఈఈలో సీటు సంపాదించుకోవడం కోసం ప్రీపేర్ అవుతున్న కొందరు విద్యార్థులు గణితశాస్త్రంలో ఇబ్బందిపడుతున్నాం.. సహాయం కావాలని చుక్కారామయ్యను కోరారు.

ఆ విధంగా ఆయనతో ఐఐటీ ఎంట్రెన్స్ పాఠాలు చెప్పించుకున్న ఆ విద్యార్థులందరూ సక్సెస్ అయ్యారు.

అలా అనుకోకుండా...అత్యంత క్లిష్టమైన ఐఐటీ ఎంట్రెన్స్ కోచింగు రంగంలోకి వచ్చిన రామయ్య అద్భుతమైన టీచింగ్ టెక్నిక్కులతో తన స్టూడెంట్స్ను మెరికల్లాగా తీర్చిదిద్దుతున్నారు.

ఐఐటీలో కాదు...అసలు రామయ్య ఐఐటీ కోచింగు సెంటర్లో సీటు రావాలంటే కూడా మొదట ఓ ఎంట్రెన్స్ టెస్టు క్లియర్ చేయాల్సి వుంటుంది.

రామయ్య ఐఐటీ కోచింగు సెంటర్లో చేరడానికి ప్రతి ఏడాది ఐదువేలమంది పోటీపడితే కేవలం 180 మందిని ఎంపిక చేస్తున్నారు.

ఇక్కడ మరో విషయం రామయ్య ఐఐటీ కోచింగు సెంటర్లో చేరాలనుకునేవారు రాయాల్సిన ఎంట్రెన్స్ టెస్టుకోసం...ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చే కోచింగు సెంటర్లు కూడా హైదరాబాదులో అనేకం వున్నాయంటే రామయ్య కోచింగు ఎంత ఫేమసో అర్థం

చేసుకోవచ్చు.

1985 నుంచి ఇప్పటి వరకు రామయ్య దగ్గర శిక్షణ తీసుకున్న విద్యార్థుల్లో  2వేల మందికి పైగా విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించి తమ భవిష్యత్‌ను బంగారుమయం చేసుకున్నారు.

సాంఘిక సంస్కర్తగా, ఉద్యమకారునిగా, విద్యావేత్తగా, రచయితగా, ఎమ్మెల్సీగా బహుముఖమైన సేవలతో లక్షలాది మంది జీవితాలకు స్ఫూర్తినిస్తున్న చుక్కా రామయ్యను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరిస్తోంది సాక్షి.